సంక్షేమ సారథి జగన్‌కు అండగా నిలుద్దాం



భీమవరం అర్బన్: చిన అమిరంలో ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ నరసింహరాజు



పాలకోడేరు: వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భూపతిరాజు

భీమవరం అర్బన్: ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేందుకు నిరంతరం శ్రమిస్తున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలుద్దామని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని చిన అమిరం గ్రామంలో శుక్రవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో భాగంగా రెండో రోజు వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల లబ్ధి, రాష్ట్రాభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కరోనా సమయంలో దేశంలోని రాష్ట్రాలలో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కరోనా కరువు ప్రభావం రాష్ట్రంపై పడకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. అమ్మఒడి, డ్వాక్రా రుణమాఫీ, రైతు భరోసా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలు 40 నుంచి 60 సంవత్సరాలలోపు మహిళలకు ఏడాదికి రూ.18 వేల 750, కాపు మహిళలకు రూ.15 వేలు, రజకులు, నాయీ బ్రాహ్మణులు, ఆటో వాలాలకు రూ. 10 వేలు, చేనేత వృత్తిదారులకు రూ.24 వేలు అందిస్తూ ప్రతికుటుంబం ఆర్థికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. అలాగే సంక్షేమ పథకాలు అందించడంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్, పార్టీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గొట్టుముక్కల సత్యనారాయణ రాజు (ధర్మరాజు), గొట్టుముక్కల పద్మరాజు, చిల్లిముంతల శ్రీనివాస్, చాపాని శివగణేష్, బుంగా నాగేశ్వరరావు, బొడ్డుపల్లి రాజు, సేనాపతి శ్రీనివాస్ తదితరులు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

పాలకోడేరు: పాలకోడేరు సచివాలయం 2 పరిధిలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' ఉత్సాహంగా సాగింది. వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎగుర వేయడమే కాకుండా, సచివాలయం పరిధిలో అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారుల సంఖ్యను, ఎంత మేరకు లబ్ధి పొందారో వివరిస్తూ, బోర్డును ప్రదర్శించారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షుడు భూపతిరాజు చంటి రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు , వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, బ్రోచర్లు పంచారు. ప్రభుత్వ పథకాలు అమలు కావాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవ్వడం అవసరమని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షురాలు కటిక శ్రీదేవి, కొత్తపల్లి కాశీవిశ్వనాథరాజు, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఉప సర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, ఉండి ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, ఎంపీటీసీలు కొత్తపల్లి స్వాతి, కునాదరాజు నాగలక్ష్మి, కాటూరి శాంతకుమారి, కునాధ రాజు రంగరాజు, వైస్ ఎంపీపీ సోడదాసి నరేష్, జేసీఎస్ జిల్లా కన్వీనర్లు ఖండవల్లి వాసు, చెన్నాప్రగడ స్థయిలు కుమార్, మండల కన్వీనర్ పాలా రాధాకృష్ణ, ఇన్‌చార్జ్ ఎంపీడీవో కాకర్లమూడి నాగేంద్ర కుమార్, ఇన్‌చార్జ్ కార్యదర్శి కనుమూరి వెంకటరాజు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు మంచి జరగాలంటే మళ్లీ జగనే కావాలి

ఉండి: ప్రజలకు మళ్ళీ మళ్ళీ మంచి జరగాలంటే రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఉండి మండలం పాములపర్రులో శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ కేశన శాంత కుమారి, పార్టీ గ్రామ అధ్యక్షుడు వర్రె పైడియ్య, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మాజీ సర్పంచ్ తాటిపట్టి పెదవీరప్ప, మాజీ సర్పంచ్ నక్కా చెన్నకేశవరావు సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాలు వివరాలు, ప్రజలు పొందిన లబ్ధిని తెలియపర్చే సమాచార బోర్డును వైఎస్సార్ సీపీ నాయకులు ప్రారంభించారు. అనంతరం ఎస్సీ ఏరియాలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ మంచి చేసే జగనన్న పక్కన నిలబడితే రాబోయే రోజుల్లో మరింత మంచి జరుగుతుందని, మోసపు మాటలు నమ్మితే గతం కంటే మరింత మోసపోతామని ప్రజలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, రణస్థుల మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంతోషానికి మళ్లీ జగనే రావాలి

ఆకివీడు: అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించడానికి మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే సీఎంగా రావాలని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. మండలంలోని అయిభీమవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని జెడ్పీటీసీ ఎగురవేయగా, డిజిటల్ బోర్డును చైర్‌పర్సన్ ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి పేద కుంటుంబ రూ.5 లక్షలు నుంచి రూ.10 లక్షలకు పైగా లబ్ధి పొందినట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో కమిషనర్ జి.కృష్ణ మోహన్, ఎంపీడీఓ కందుల వాణి, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు, సర్పంచ్ గాలి సామ్రాజ్యం , వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యెం కృష్ణ, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షుడు గుండా సుందరరామనాయుడు, మాజీ ఎంపీటీసీ అంబటి రమేష్, జేసీఎస్ పట్టణ అధ్యక్షుడు శిరపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎండీ సిద్దిక్, మాజీ ఎంపీపీ గొట్టుముక్కల బాబ్జీరాజు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనకు మళ్లీ జగనే కావాలి

కాళ్ల: అవినీతికి తావులేని పరిపాలన కావాలంటే మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు అన్నారు. మండల కేంద్రం కాళ్లలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలుపుతూ ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు. అనంతరం మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో గత నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు సుమారు రూ.18.50 కోట్లు సంక్షేమం, అభివృద్ధి రూపంలో ప్రజలకు అందించినట్లు తెలిపారు. గృహసారథులు, వలంటీర్లు, కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అందించిన సంక్షేమం తేడాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మేలు జరిగిందని నమ్మితే మరలా రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, ఎంపీటీసీ సత్యవతి, మండల కన్వీనర్ గణేష్న రాంబాబు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామకృష్ణంరాజు, ఆకివీడు ఏఎంసీ చైర్మన్ షేక్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు గంటా ఆనందరావు, డైరెక్టర్ నిమ్మల వెంకటరత్నం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల అభివృద్ధికి కృషి

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పేదల తరపున పెత్తందార్లతో యుద్ధం చేస్తున్నందుకు, జగనన్న వచ్చాక ప్రతి పేదవాడు తలెత్తుకుని బతుకుతున్నందుకు, దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు.. ఈ నాలుగున్నర ఏళ్లలో జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే 'వై ఏపీ నీడ్స్ జగన్' అని వివరించారు వీరవాసరం 1 సచివాలయ పరిధిలో సుమారు రూ.70 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరుగుతుందని తెలిపారు. అనంతరం తూర్పు చెరువు సెంటర్ వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, మండల కన్వీనర్ కడలి ధర్మారావు, సర్పంచ్ చికిలే మంగతాయారు, గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, సత్యనారాయణ మూర్తి,కందుల సురేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వీరవాసరం: మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి



ఉండి: పాములపర్రులో బ్రోచర్ అందజేస్తున్న నాయకులు



ఆకివీడు: సచివాలయం-4లో డిజిటల్ బోర్డు ఆవిష్కరణ



కాళ్ల: మహిళను పథకాల లబ్ధిని అడిగి తెలుసుకుంటున్న నాయకులు

క్లుప్తంగా

గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: పట్టణంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీన ప్రారంభమయ్యే 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్‌ను శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారంరోజుల పాటు నిర్వహించే వారోత్సవాల్లో విద్యార్థులకు దేశభక్తి గీతాలు, వ్యాసరచన, ఆట, పాటలు, క్విజ్ వంటి పోటీలు నిర్వహించనుండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చదువరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, డీవీఎస్ చంద్రాజీ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, గ్రంథాలయ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, అడగర్ల ప్రభాకర్ గాంధీ, కలిగొట్ల గోపాల శర్మ, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దాళ్వాలో అనువైన వంగడాలే సాగు చేయాలి



మాట్లాడుతున్న సీతారామయ్య

ఆకివీడు: దాళ్వా సాగులో అనువైన వంగడాల్ని మాత్రమే సాగు చేయాలని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశాలకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలన్నారు. ఏడీఏ కేఎస్ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దాళ్వా సాగులో పీఆర్ 126 సాగు చేయవద్దని సూచించారు. రైతులు పంట నమోదు రశీదుల్ని వీఏఏల నుంచి తీసుకోవాలన్నారు. ఆర్బీకేల పరిధిలో రైతుల్ని వెదజల్లే పద్ధతికి ప్రోత్సహించాలని సూచించారు. సమయం, నీటి ఆదా, వ్యయం తక్కువ అవుతుందని శ్రీనివాస్ తెలిపారు. సమావేశంలో ఏఓ ప్రియాంక, ఆర్బీకే చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలి



బహుమతులు పొందిన విద్యార్థినులు

భీమవరం అర్బన్: విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని జిల్లా చెకుముకి కన్వీనర్ రేపాక వెంకన్నబాబు అన్నారు. భీమవరం మండలంలోని అనాకోడేరు గ్రామం డీఎన్నార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చెకుముకి పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వెంకన్న బాబు మాట్లాడుతూ ఇటువంటి పోటీ పరీక్షలలో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన పెంపొందుతుందన్నారు. అనంతరం 8,9,10 తరగతుల పోటీ పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబర్చిన యు.రుతుగ్రీస్, ఆర్.మహిమా తేజ స్వీటీ, జి.సత్యప్రసాద్‌లకు ప్రథమ బహుమతులను ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాళ్లలో 18 దుకాణాలకు అనుమతి

కాళ్ల: దీపావళి సందర్భంగా మండలంలో 21 గ్రామాల్లో మొత్తం 18 బాణసంచా దుకాణాలకు అనుమతి ఇచ్చినట్లు తహసీల్దారు టీఏ కృష్ణారావు శుక్రవారం తెలిపారు. ఏలూరుపాడులో 5, కాళ్లలో 6, కాళ్లకూరులో 1, పెదఅమిరంలో 1, సీసలిలో 2, జువ్వలపాలెంలో 2, బొండాడలో 1 చొప్పున బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు తెలిపారు. దుకాణాల వద్ద నిబంధనల మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అయితే కొన్ని గ్రామాల్లో బాణసంచా దుకాణాలు ముందే ఏర్పాటయ్యాయి. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో ఇంకా అనుమతులు రాకుండానే అమ్మకాలు చేపట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వ్యక్తికి గాయాలు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వ్యక్తి గాయపడగా, పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గరవళ్ల దిబ్బ గ్రామానికి చెందిన నేతల బాలరాజు జాతీయ రహదారిపై స్కూటీపై వెళ్తుండగా వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై బి.మోహన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఆద్యుడు చంద్రబాబే



మాట్లాడుతున్న మంగరాజు

సాక్షి, భీమవరం: ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఆద్యుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. శుక్రవారం భీమవరంలో జరిగిన మాలమహానాడు సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ కల్పించిన హక్కుల ద్వారా రాజ్యాధికారం వైపు వెళుతున్న తరుణంలో ఎంఆర్‌పీఎస్ నాయకుడు మంద కృష్ణను తెరమీదకు తెచ్చి మాల, మాదిగ మధ్య చీలిక తీసుకువచ్చారన్నారు. ఎస్సీల మధ్య విభేదాలు సృష్టించిన చంద్రబాబు పట్ల అప్రమత్తంగా ఉండి మాలల పంతం చంద్రబాబు అంతం అనే నినాదంతో టీడీపీకి బుద్ధి చెప్పాలని మంగరాజు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోనికి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీలకు సమన్యాయం చేస్తున్నారని, అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీల ఐక్యత, అభివృద్ధికి దోహదపడాలని మంగరాజు కోరారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు జి.బుచ్చిబాబు, వి.సునీల్‌బాబు, కె.బాబ్జీ, ఎస్.ఎలీషా, పి.మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం



రాయలంలో కాషాయాన్ని తయారు చేస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఫలాలు, కాయగూరలు భుజిస్తే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వీఏఏ మానిక, వీఓఏ అరుణ కుమారి అన్నారు. భీమవరం మండలంలోని రాయలం గ్రామ రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలపై క్రిమిసంహారక మందులతో పండించిన కాయగూరలు, వరి, పండ్లు, ఇతర చిరు ధాన్యాలను తిని అనారోగ్యం పాలవడమే కాకుండా ఆయుర్దాయాన్ని చేజేతులా తగ్గించుకుంటున్నామన్నారు. నాటు ఆవు మూత్రం , పచ్చిమిర్చి, వెల్లుల్లి, పొగాకు, వేపాకులను ఉపయోగించి మిశ్రమాన్ని తయారు చేసి పంట చేలు, కాయగూరలు, పండ్లు చెట్లులకు వినియోగిస్తే తెగులు వ్యాప్తిని నియంత్రించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అందరూ మొగ్గు చూపాలన్నారు. కార్యక్రమంలో ఎ.రమేష్, కె.శివకృష్ణ, ఎస్.సురేష్, అశ్విని ప్రసన్న, సీహెచ్ గాయత్రి, వి.నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాల్సిందే..

అగ్నిమాపక అధికారి అజయ్‌కుమార్



అజయ్‌కుమార్

తణుకు: దీపావళి పురస్కరించుకుని తణుకు అగ్నిమాపక కేంద్రం పరిధిలో బాణసంచా విక్రయించుకునేందుకు మొత్తం 73 మందికి తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేసినట్లు తణుకు అగ్నిమాపక అధికారి ఐ.అజయ్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే 12 మంది హోల్‌సేల్ లైసెన్సులు కలిగి ఉన్నట్లు చెప్పారు. శనివారం ఆయన సాక్షితో మాట్లాడారు. తణుకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 50 మందికి తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేయగా, ఇరగవరం మండలంలో 10, దువ్వలో 7, వేల్పూరులో 6 చొప్పున లైసెన్సులు ఇచ్చినట్లు చెప్పారు. వీరంతా కేవలం మూడు రోజులు మాత్రమే బాణసంచా విక్రయించుకునేందుకు అనుమతి ఉందన్నారు. ముఖ్యంగా దుకాణాలు మానవ నివాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని, ఆవరణలో కనీసం 9 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగి ఉండాలన్నారు. బాణసంచా ఉంచే ప్రాంతాన్ని కేవలం అమ్మకాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు. ఒక దుకాణం నుంచి మరో దుకాణానికి కనీసం మూడు మీటర్లు దూరం ఉంచాలని షాపుల్లో 18 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన పిల్లలను నియమించకూడదని చెప్పారు. ఒక్కో షాపు వద్ద రెండు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌లను ఏర్పాటు చేయాలని 200 లీటర్లు సామర్థ్యం కలిగిన వాటర్ టిన్నులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని అజయ్‌కుమార్ హెచ్చరించారు.

ఉండిలో ధన్వంతరి జయంతి



ఆర్ఎంపీ ప్రసాద్‌ను సత్కరిస్తున్న నాయీ బ్రాహ్మణ నాయకులు

ఉండి: ఉండి నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యాన ఆయుర్వేద వైద్య మూలపురుషుడు ధన్వంతరి మహాస్వామి జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ వైద్యుడు ప్రసాద్‌ను సంఘ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఉండి నాయకులు మల్లువలస అప్పారావు, దుర్గారావు, సంఘ రాష్ట్ర నాయకుడు ఎంవీవీ సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎం.రవీంద్రనాథ్, ముత్యాలపల్లి రాంబాబు, సన్యాసిరావు, హరికృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో చీరల వేలం

భీమవరం ప్రకాశంచౌక్: స్థానిక శ్రీ దుర్గాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరల బహిరంగ వేలం పాట నిర్వహించారు. చీరల వేలం ద్వారా అమ్మవారికి రూ. 24,650 ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి గొట్టుముక్కల నాగ సీతారామరాజు తెలిపారు. శ్రీ శక్తీశ్వర స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.శ్రీనివాసరావు పర్యవేక్షించినట్లు చెప్పారు. దేవస్థానం చైర్మన్ పిప్పళ్ల సూర్యారావు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారని తెలిపారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ఆకివీడు: మండలంలోని దుంపగడప గ్రామంలో ఉన్న వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈనెల 14వ తేదీ నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సుజాత తెలిపారు. కళాశాల ఆవరణలో జరిగే కార్యక్రమంలో 15వ తేదీన పర్యావరణ కాలుష్యం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై వక్తృత్వ పోటీలు, 16న గ్రంథాలయాల వినియోగంలో సాంకేతిక ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు, 17న మహిళా ఆర్థిక స్వాతంత్ర్యం-పొదుపు, బాలికల పరిరక్షణ-ఆవశ్యకతలపై చిత్రలేఖన పోటీలు జరుగుతాయని, 18న పుస్తక ప్రదర్శన, 20న ముగింపు సభ ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చునని ఆమె తెలిపారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఆకివీడు: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకివీడు రూరల్ బ్యాంక్(సొసైటీ) త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి పిలుపునిచ్చారు. స్థానిక మాదివాడ కల్యాణ మందిరంలో వెలుగ, ముస్లిం వీధి సమాఖ్య సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ లక్షలాది రూపాయలు డ్వాక్రా రుణాలు పొందుతున్న మహిళలు ఆయా ప్రాంతాల్లో కుటీర పరిశ్రమల్ని స్థాపించవచ్చునన్నారు. ప్రతి గ్రూపునకు రూ.5 లక్షలు నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నందున సంఘాల పరిధిలో పరిశ్రమల స్థాపనకు మక్కువ చూపాలన్నారు. మెప్మా చైర్మన్ మోరా జ్యోతి మాట్లాడుతూ సున్నా వడ్డీ, ఆసరా ద్వారా డ్వాక్రా రుణ సొమ్మును మొత్తం తిరిగి పొందుతున్న మహిళలు వ్యాపార రంగంపై దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో చైర్‌పర్సన్ జామి హైమావతి, వార్డు కౌన్సిలర్ కటికతల జాన్ వెస్లీ, సువర్ణరాజు, వార్డు కన్వీనర్ తిప్పా దుర్గాభవాని, వాడపల్లి మోహన్, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రా కేశవ, సంఘ సభ్యులు, ఆర్పీలు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రహదారి పనులు

పెంటపాడు: అత్తిలి- అలంపురం ఆర్అండ్‌బీ రోడ్డు కొండేపాడు వద్ద పాడైంది. ఈ విషయాన్ని గ్రహించిన కొండేపాడు గ్రామ వైఎస్సార్ పార్టీ నాయకులు, వెంకయ్యకాలువ వద్ద ఉన్న ఆటో యూనియన్ సభ్యులు చందాలు వేసుకుని శుక్రవారం జేసీబీ సాయంతో కొంతమేర రహదారి గోతులు పూడ్చారు. మెరక పల్లాలను సరిచేశారు. ఈ విషయాన్ని స్థానిక ఆర్అండ్‌బీ అధికారులకు సమాచారం అందించారు.